జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 64 | శుక్రవారం 25 జూలై 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# కోటాపై పోరాడుదాం

## బీసీ బిల్లుల ఆమోదానికి ఎంపీలుగా మీరు పార్లమెంటులో కొట్లాడండి

## నేను, మా ఎమ్మెల్యేలు కలిసి జంతర్ మంతర్ వద్ద పోరాడుతాం




**ఇది 'రేర్' సర్వే.. 'రేర్' అంటే త్వరలో చెబుతా**

**కుల సర్వే, బీసీ బిల్లుల ఆమోదంపై సోనియా లేఖ..**

**నాకు నోబెల్, ఆస్కార్‌తో సమానం**

**మోదీ కన్వర్టెడ్ బీసీ.. బీజేపీ బీసీ వ్యతిరేకి**

**కాంగ్రెస్ ఎంపీలకు రేవంత్ ప్రజెంటేషన్**

**తెలంగాణ సమగ్ర కుల సర్వే డేటా మొత్తం 88 కోట్ల పేజీలు వచ్చిందని వెల్లడి**

న్యూఢిల్లీ, (సందేశం టైమ్స్) తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికీ తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల (ఎస్ఈఈఈపీసీ) సర్వే దేశానికే ఆదర్శం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమగ్ర వివరాలతో క్షుణ్ణంగా చేపట్టిన ఈ సర్వేకు సంబంధించి.. తమ వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉందని తెలిపారు. ఈ సర్వేపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారని గుర్తుచేసిన ఆయన.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 ఫిబ్రవరి 4న సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 4నాటికి పూర్తి చేశామని తెలిపారు. అందుకే, ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకొంటున్నామని వెల్లడించారు. కుల గణనకు సంబంధించి తమ ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించిందని.. సర్వే సమయంలో అందుబాటులో లేనివారికి ఆన్‌లైన్ ద్వారా, టోల్ ఫ్రీ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని వివరించారు. సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారని తెలిపారు. సర్వేలో 3.9 శాతం మంది తమకు కులం లేదని చెప్పారని.. ఇది తెలంగాణలో సరికొత్త పరిణామమని రేవంత్ అన్నారు. సర్వే ప్రకారం తాము స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్యా, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని గుర్తుచేశారు. బీజేపీ తొలి నుంచి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని రేవంత్ ఈ సందర్భంగా విమర్శించారు. ప్రధాని మోదీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ అని పునరుద్ఘాటించారు.

# రాష్ట్రంలో భారీ వర్షాలు..

## కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్త సూచనలు




(సందేశం టైమ్స్) : రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి పెరుగుతుండటంతో జనం అప్రమత్తంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు.ప్రజా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు, వరదల కారణంగా ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే సహాయం అందేలా అధికారులు ఎల్లప్పుడూ జిల్లాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షిస్తుండాలని కూడా సీఎం సూచించారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్.. పోలీసుల నోటీసులు




మేడ్చల్:జూలై 24 (సందేశం టైమ్స్) : కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు (గురువారం, జులై24) సోదాలు నిర్వహించినట్లు వదంతులు గుప్పుమన్నాయి. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు వచ్చాయి.

## తెలంగాణలో చేపట్టిన సర్వే

# దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే



ఢిల్లీ,జూలై 24(సందేశం టైమ్స్) : తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే.కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే.

# ఘనంగా కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు..

**కేటీఆర్ యువతకు మార్గదర్శకుడు**

**తెలంగాణ భవిష్యత్తుకు ఆశాకిరణం కేటీఆర్**

**మాజీ ఎమ్మెల్యే నన్నపనే నరేందర్**



కరీమాబాద్, జులై 24 (సందేశం టైమ్స్) : కేటీఆర్ యువతకు మార్గదర్శి, తెలంగాణకు భవిష్యత్ ఆశాకిరణం.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అభివృద్ధిని ప్రపంచానికి చాటిచెప్పిన దార్శనికుడు కల్వకుంట్ల తారకరామారావు అని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. గురువారం కేటీఆర్ 49వ జన్మదినోత్సవం వేడుకలు వరంగల్ పోచం మైదానం సెంటర్లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, వందలాది మంది నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కేటీఆర్ జన్మదినోత్సవం వేడుకల్లో పాల్గొనగా, మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేశారు. జై కేటీఆర్ జై కేసీఆర్ జై జై టిఆర్ఎస్ పార్టీ నినాదాలతో పోచం మైదానం ప్రాంగణం మారు మ్రోగింది. పోచమ్మ మైదాన్ ప్రాంతమంతా కేటీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని గులాబీ మయంగా మారింది. పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినోత్సవం వందలాది మంది ప్రజల మధ్యన జరుపుకోవడం ఆనందంగా ఉందని రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ భవిష్యత్తు ఆశా కిరణం కేటీఆర్ అని అన్నారు. అనంతరం కేక్ పండ్లు పంపిణీ చేశారు.




# జర్నలిస్టులకు గుడ్ న్యూస్..

## తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

ఖమ్మం జూలై 24 (సందేశం టైమ్స్) : జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం, జులై 24) ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు

# యూరియా, ఎరువులు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయి....




## ఎరువుల కొరకు రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్ నెంబర్ 8977741771

### అధికారులు రైతులకి అండగా ఉండాలి....
### వాతావరణ సమాచారం రైతులకి అందించాలి.....
### ఆయిల్ పామ్ సాగు కొరకు రైతులను ప్రోత్సాహించాలి...
### ఉద్యానవన దర్శిని పుస్తకం ఆవిష్కరణ...
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సందేశం టైమ్స్ : జిల్లాలో యూరియా 10,000 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉందని, అలాగే ఎరువులు కావాల్సినంత ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో వ్యవసాయ అధికారులు, ఉ ద్యానవన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టడంలో, విత్తనాలు సేకరించి నాణ్యత పరిశీలించటంలో వ్యవసాయ అధికారులు బాగా పని చేసారని కలెక్టర్ అభినందించారు. రైతు భరోసా ద్వారా రైతులకి ముందస్తుగా విజయవంతంగా పెట్టుబడి అందించామని రైతులకి వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో వర్షాలు, సీజనల్ వ్యాధులు, ఎరువుల లభ్యతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికలకి పరిమితం కాకుండా క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాతావరణ మార్పులకి అనుగుణంగా పంటలకి పలు సూచనలు చేసారని అవసరం ఉన్న చోట శాస్త్రవేత్త లను తీసుకొచ్చి సమస్యలు పరుష్కరించాలని తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణాలు నిరంతరం తనిఖీ లు చేసి ప్రతి రోజు మండల వారీగా స్టాక్ లభ్యత తెలియజేయాలనీ సూచించారు.ప్రతి రోజు జిల్లాలో యూరియా లభ్యత తెలియజేయాలనీ, ప్రతి దుకాణం లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి స్టాక్ రైతులకి కనపడేలా ప్రదర్శించాలని అన్నారు. యూరియా ఎక్కువ ధర కి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.వేప పూత పూసిన యూరియా ని వేరే విధంగా %ఖుఽ% బ్లూ (డి ఏ ఎఫ్) డీజిల్ కొరకు అలాగే ఇండస్ట్రీయల్ కొరకు ఉపయోగించరాదని ఎక్కడైనా మీ దృష్టికి వస్తే నమూనా సేకరించి పంపించాలని తెలిపారు. ఎరువుల కొరత ఏర్పడితే కంట్రోల్ రూమ్ నెంబర్ 8977741771 కి కాల్ చేసి తమ సమస్య తెలియజేయవచ్చు అని తెలిపారు.పంట రుణాల కొరకు బ్యాంకు లలో ఏమైనా సమస్యలు ఏర్పడితే అధికారులు పరిష్కరించాలని తెలిపారు.వాతావరణంలోని మార్పులు రైతులకి వాట్సప్ గ్రూప్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు.రైతు భీమా పథకం మరణించిన రైతు కుటుంబ సభ్యులకి అండగా ఉండేందుకు ఇస్తున్నారని వాటిని వారం రోజుల్లో పరిష్కరించాలని, పెండింగ్ ఉంచవద్దని అన్నారు.ఆయిల్ పామ్ పంటపై రైతులకి అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు.మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆర్గానిక్ పంటలను,ఇతర వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని సూచించారు.వన మహోత్సవం లో వ్యవసాయ శాఖ కి ఇచ్చిన 3 లక్షల లక్ష్యాని అధిగామించేలా మొక్కలు నాటాలని అన్నారు.మట్టి నమూనాలను సేకరించి రైతులకి సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.
ఉద్యాన దర్శిని పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యాన వన అధికారి నాగయ్య, ఏ డి ఏ లు, ఏ ఓ లు, ఏఈ ఓ లు, ఎం హెచ్ ఓ లు, హెచ్ ఈ ఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో విజయకేతనం ఎగురవేస్తాం

## -బీజేపీ పార్టీ అధ్యక్షులు కే అశోక్ కుమార్



సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24జులై: నేడు సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన స్థానిక జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కార్యాశాల లో భాగంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఉ న్నటువంటి 9 ఎంపీటీసీలు ఒకటి జడ్పిటిసి స్థానంలో బిజెపి అభ్యర్థులను బరిలో దింపి విజయకేతనం ఎగురవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆందోల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ స్వామి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్ పటేల్, మండల జనరల్ సెక్రెటరీ యాదయ్య %ఽ% నగేష్ చారి, నియోజకవర్గం బీజేవైఎం కో కన్వీనర్ అనిల్ కుమార్,మండల సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సంగమేశ్వర్, మండల సీనియర్ నాయకులు వెంకట్రావు , చందు,మాజీ ఉపసర్పంచ్ ఆగమయ్య, ఆంజనేయులు లక్ష్మణ్ వినయ్ కుమార్ నర్సింలు, తమ్మాలి శ్రీశైలం, గోపాల్ ,జయపాల్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో చౌటకూర్ , జోగిపేట మండలాలలో పర్యటన



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24జులై సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా చౌటుకూరు మండల కేంద్రం లో ఉన్నా హొటల్ లో స్థానిక నాయకులతో కలసి మాట్లాడారు. హొటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . హొటల్ లో తయారు చేస్తున్న వంటకాలను పరిశీలించారు . ఫుడ్ సేఫ్టీ నిబంధలను పాటించాలని నిర్వాహకులను కోరారు. నూతనంగా నిర్మిస్తున్న కే జి బి వి స్కూల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పోలీస్ స్టేషన్ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు . అనంతరం , సుల్తాన్ పూర్ జె యన్ టీ యు కాలేజీ ప్రహారి గోడ నిర్మాణ పనులను పరిశీలించారు . జె యన్ టీ యూ విద్యార్థుల కు మంత్రి సహకారం తో అందించిన 100 సైకిల్ లను పరిశీలించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు . సుల్తాన్ పూర్ జె యన్ టీ యూ కాలేజీ లో అధునాతన ఆడిటోరియం ను , 200 ఫీట్ల టవర్ ను , అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ . పర్యటనలో భాగంగా జోగిపేట లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు . నిర్మాణ పనులను శర వేగంగా పూర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు .ఈ పర్యటనలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంట సంగారెడ్డి జిల్లాసికలిగార్ సంఘం జిల్లా అధ్యక్షుడు దర్యావ్ సింగ్,ర్ డి ఓ పాండు , మండల రెవిన్యూ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

# కోనాపూర్ నాగులపల్లి రహదారి పరిస్థితిపై నాయకుల ఆందోళన




సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూన్ 24 2025: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని కోనాపూర్ నాగులపల్లి మధ్య ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి గుంతలతో నిండిపోయి ప్రజలకు నరకాన్ని తలపిస్తోంది. ఇది ఇక కేవలం రహదారి సమస్య కాదు ఇది గ్రామాల ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, రవాణ అనేక జీవనాధారాలపై ప్రభావం చూపుతున్న సర్వసాధారణ ప్రజల హక్కుల పై దాడి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులకు గట్టి హెచ్చరిక

ఇంతటి దయనీయ పరిస్థితిలో ప్రజలు బతుకుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం అంటే ఇది ప్రభుత్వ పరిపాలన వైఫల్యం. ప్రసవ వేదనలో ఉన్న మహిళకైనా అంబులెన్స్ అందని స్థితి దేశంలో ఏ మూలా ఉన్నా అది మనం మన దేశ పరాజయం అని భావించాలి. తక్షణమే రహదారి నిర్మాణం ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉ ద్యమానికి దిగడం ఖాయం. ఈ సందర్భంగా టీ. ఎస్. ఏసేభు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నారు విద్యార్థులు మూడు కిలోమీటర్ల దూరం పాడైన మార్గంలో నడవడం వృద్ధులు ఆసుపత్రికైనా వెళ్లలేని దుస్థితి అంటే ఇది పాలకులకు మానవతా విలువలే లేవన్న అర్థం. రైతుల పంటలు మార్కెట్‌కు రవాణా చేయలేక నష్టాల బారిన పడుతున్న దశలో, ప్రభుత్వం చేతులెత్తేయడం అర్థరహితమైంది. ఇది చిన్న ఉద్యమం కాదు ప్రజల జీవన విధానంపై పోరాటం. ఇక మేము మౌనంగా ఉండం అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు అత్యవసర సేవలకు వాహనాలు రాకపోవడం విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడటం రైతులు పంటలు విక్రయించలేక నష్టపోవడం వృద్ధులు మహిళలు నడిచే పరిస్థితి లేకపోవడం బస్సులు, ఆటోలు నిలిచిపోయి ప్రజలు కఠిన జీవితం గడపడం ప్రజల డిమాండ్లు స్పష్టం కోనాపూర్ నాగులపల్లి రహదారిని తక్షణమే పూర్తిగా అభివృద్ధి చేయాలి ప్రతి వాహనానికి నడిచే స్థాయిలో బహుళ ప్రయోజన రహదారిగా మార్చాలి. గ్రామస్తుల రవాణా సౌలభ్యం కోసం బస్సు, అంబులెన్స్, స్కూల్ బస్సుల నడకకు మార్గం కల్పించాలి. వ్యవసాయ రవాణకు ప్రత్యేక ప్రణాళిక తీసుకురావాలి ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు ఈ రహదారి అభివృద్ధి చేయాలి. ప్రభుత్వం మౌనంగా కొనసాగితే, ఇది ప్రజలపై మోసం చేసినట్టే. నేడు రోడ్డే లేదు రేపటికి వోటుకైనా రావాల్సి వస్తుంది. అంతకంటే ముందు స్పందించకపోతే, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలంతా పోరాట బాట పడతారు. దీనికి పూర్తి బాధ్యత పాలకులదే అవుతుంది అని డీ. కుమార్ మరియు టీ. ఎస్. ఏసేభు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

# ప్రమాదం అంచున వాయిల సింగారం రిజర్వాయర్



## ■ కన్నెత్తి చూడని నేటిపారుదల అధికారులు

సందేశం టైమ్స్ : అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ రిజర్వాయర్ ప్రమాద అంచున ఉన్నది గత సంవత్సరం కురిసినటువంటి భారీ వర్షాలకు కట్ట పూర్తిగా కోతకు గురైనది అలుగుపై ఉన్నటువంటి షట్టర్లు కూడా మరమ్మతులు చేయలేదు కేవలం కింది స్థాయి అధికారులు మాత్రమే చెరువు వద్దకు వచ్చి పర్యవేక్షణ చేస్తున్నారు గత రెండు రోజుల నుండి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు చెరువు స్థాయిని మించిన నీరు చెరువులో చేరటం వలన చెరువు కట్ట తెగే ప్రమాదంగా ఉన్నది కానీ నీటి పాదాల శాఖ అధికారులు అయినటువంటి గాని గాని ఇంతవరకు ఈ చెరువుపై పర్యవేక్షణ చెయ్యలేదు గత సంవత్సరం కురిసినటువంటి భారీ వర్షాలకు చెరువు కట్ట కోతకు గురైనది మరమ్మతులు నోచుకోలేదు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా నిమ్మకు నీరెత్తిన విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు కోతకు గురైనటువంటి చెరువు కట్టను యుద్ధ ప్రాతిపతన మరమ్మతులు చేయాలని గ్రామస్తులు రైతులు మత్స్యకారులు కోరుతున్నారు

# నేడుపుల్కల్ మండల్ లోఘనంగా కె.టి.ఆర్.జన్మదిన వేడుకలు



సందేశం టైం: అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 24జులై: నంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలకేంద్రంలోనేడు మాజిమంత్రి,మరియు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల మాజీ మంత్రి కె టి ఆర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న పుల్కల్ మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు మాచర్లవిజయ్ కుమార్ అద్వర్యంలో ఘనంగాజరిపారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్లవిజయ్ కుమార్. ఉ పాధ్యక్షులు బేగారివిష్ణయ్య,మహేబాబు.మాజి ఎం టి సి శ్రీనివాస్ చారి,సింగూర్ మాజీ సర్పంచ్ రాజగౌడ్,రాయిపాడ్ రాజు, బర్మలరాజు, తాడుమన్నూర్ మాణయ్య,పెద్దగొల్ల అంజయ్య, చిట్టేపువిరారెడ్డి,పి.విష్ణవర్ధన్ రెడ్డి,మరియు వివిధగ్రామాలకార్యకర్తలు, తదితరులుపాల్గోన్నారు.

# సంపాదకీయం

## ఆదివాసుల మతం ఏమిటి

జనాభా గణన అధికారి మా ఇంటికి వచ్చిన ప్రతిసారి నన్ను 'మీ మతం ఏమిటి' అని అడుగుతారని ఎంతో ఆశతో ఎదురుచూసేవాణ్ణి. కానీ, నా ఆశను అడియాశ చేస్తూ నన్ను అడగకుండానే వారు నా మతాన్ని హిందువుగా నమోదు చేసేవారు. ఎందుకు మతం అడగలేదని వారితో అంటే, మీరు హిందువులు కదా అని ఆశ్చర్యంగా సమాధానం ఇచ్చేవారు. జనగణన సమయంలో ప్రతి ఆదివాసీ బిడ్డకు ఎదురయ్యే సంఘటన ఇది. కేంద్ర ప్రభుత్వం 2021లో జరగాల్సిన జనగణనను ఎట్టకేలకు 2027లో నిర్వహించడానికి నిర్ణయించింది. ఈ జనగణనలో ఒక ప్రత్యేకత ఏమంటే, ప్రతి పౌరుడి కులాన్ని నమోదు చేయటం. 1931 తరువాత కులాలవారీ జనగణనను నిలిపివేశారు. దీంతో పాటు ఆదివాసులను అనే మత కేటగిరీ నుంచి తొలగించి హిందూ మతంలో విలీనం చేయాలనే ప్రతిపాదన కూడా చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది.ఇదే జరిగితే ఆదివాసులు తమ మతాన్ని ప్రత్యేక మతంగా నమోదు చేసుకునే హక్కును కోల్పోతారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 నిబంధనను ఉల్లంఘించడమే. ఈ నిబంధన%–% ప్రతి పౌరుడు తనకు ఇష్టమొచ్చిన మతాన్ని ఆచరించే హక్కును కల్పిస్తోంది. వందలాది మత సమూహాలు ఈ నిబంధనను ఉపయోగించుకుని ఓఆర్‌పీ కేటగిరీలో తమ మతాన్ని నమోదు చేసుకుంటున్నాయి. ఈ మధ్య కాలం నుంచే ఆదివాసులు తమను ప్రత్యేక మతంగా గుర్తించాలనే డిమాండ్‌తో ముందుకు వస్తున్నారు. ఈ డిమాండ్‌ను ఆదిలోనే తొక్కేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ఇప్పటికే ఆదివాసులను గుండుగుత్తగా హిందువులుగా నమోదు చేస్తున్నారు.వాస్తవానికి ఆదివాసుల మత విశ్వాసాలకూ హిందూ మతానికీ ఏ సంబంధమూ లేదు. బ్రిటిష్ వలస పాలనలో 1871లో మొదలైన జనగణనతోనే ఆదివాసుల మతం ప్రశ్నార్థకంగా మారింది. బ్రిటిష్ పాలకులకు ఎవరిని హిందువులుగా గుర్తించాలనే ప్రశ్న ఒక సవాలుగా మారింది. ఎందుకంటే అప్పటికి దేశంలో ఇస్లామేతర మతాలు తమ ప్రత్యేక ఉనికిని కలిగివుండేవి. మొదటగా ఇస్లామేతర మత విశ్వాసాలను బ్రిటిష్ వారు పెగానిజంగా పరిగణించారు. అంటే బహుదేవత ఆరాధన, ఆత్మలను, ప్రకృతిని పూజించటం, విగ్రహారాధన చేయడం. ఈ మతాచారాలకు 19వ శతాబ్దంలో హిందూ మతంగా నామకరణం చేశారు. ఇందులో బ్రిటిష్ పాలకులతో పాటు, మత సంస్కరణవాదులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఇండియాలో పురాతనకాలం నుంచి అనేక ప్రాంతీయ మతాచరణలు ఉన్నాయి. అయితే దేశ స్థాయిలో బ్రాహ్మణ (వైదిక), శ్రమణ (బౌద్ధ, జైన) మతాలు ఉండేవి. ఇవి మళ్లీ అనేక శాఖలుగా విభజన అయ్యాయి. బ్రాహ్మణిజం ముఖ్యంగా వైష్ణవ, శైవంగా విభజన అయింది. శైవిజం బ్రాహ్మణేతర మతాచారాల నుంచి అభివృద్ధి చెందింది. హిందూ అనే పదాన్ని 11వ శతాబ్దం ముస్లిం చరిత్రకారుడు అల్బెరూనీ మొదటిసారి వాడారు. దీనిని సింధూ నది తూర్పున ఉన్న భౌగోళిక ప్రాంతాన్ని, ఆ ప్రజల సంస్కృతిని వర్ణించడానికి వాడారు. క్రమంగా ముస్లిమేతరులను హిందుస్థానీలుగా వర్ణించారు. అలా ఈ పదం ముస్లిమేతరుల భాష, సంస్కృతి, మతాచారాలను వర్ణించడానికి వాడారు.బ్రిటిష్ పాలకులు దేశంలోని విభిన్న మత విశ్వాసాల్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి హిందూయిజంను ఏకరీతి మతంగా రూపొందించడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో అనేక ప్రశ్నలు ముందుకొచ్చాయి. ఒక మతాన్ని ఆధునిక మతంగా గుర్తించాలంటే అది మోనోథియిజం (ఒకే దేవుని విశ్వాసం) పునాది మీద నిర్మితమై ఉండాలి. హిందూయిజంలో కోట్లాది దేవతలున్నారనే భావన ఉంది. మరి ఇది ఆధునిక మతం ఎట్లా అవుతుందనే ప్రశ్న వచ్చింది. అప్పుడు రాజా రామ్మోహన్‌రాయ్ వేదాంత గ్రంథాల్లో మోనోథియిజం ఉందని ప్రచారం చేయడంతో ఇది ఆధునిక మతంగా గుర్తింపు పొందింది. హిందూయిజాన్ని ఒక మతంగా పరిగణించిన తరువాత ఎవరిని హిందువులుగా గుర్తించాలనే ప్రశ్న ముందుకొచ్చింది. ఏ కులం, సమూహం హిందూయిజంలో భాగం అనే ప్రశ్న అపరిష్కృతంగా ఉండిపోయింది. ఈ చర్చ ఆదివాసుల మతవిశ్వాసాలపై చాలా ప్రభావం చూపింది. ఎందుకంటే హిందూయిజానికి, ఆదివాసీ మతానికి మధ్య గీత క్రమంగా చాలా పలచనైంది. అనేక ఆదివాసీ దేవతలు హిందూ దేవతలుగా చలామణి అవుతున్నారు. ఆ దేవతలకు సంస్కృత పేర్లు పెట్టి, ఆ దేవతలను ఆదివాసీలకు కాకుండా చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి.ఎవరిని హిందువులుగా గుర్తించాలనే చర్చ 19వ శతాబ్దం చివరి అంకంలో తారస్థాయికి చేరింది. దయానంద సరస్వతి హిందూ మతంలోని బహుళ అంధ మత ఆచరణలను తిరస్కరించి శుద్ధ ఆర్యవాదాన్ని ప్రచారం చేశారు. ఆయన దృష్టిలో నిజమైన హిందువులు కేవలం ఆర్యులు. కానీ 20వ శతాబ్దానికి వచ్చేసరికి మత రాజకీయాలు మొదలైనాయి. అప్పుడు మత గణాంకాలు రాజకీయ అధికారానికి మార్గమయ్యాయి. ఈ నేపథ్యంలోనే హిందూ మహాసభ నాయకుడు సావర్కర్ 1923లో "హిందూత్వ: హిందువు ఎవరు?" అనే రచనలో ఎవరు హిందువు అనే విషయాన్ని నిర్వచించారు. ఆయన ప్రకారం... ఎవరైతే భారతదేశాన్ని పితృభూమి, పుణ్యభూమిగా స్వీకరిస్తారో వారే హిందువులు. ఈ భావజాలం దేశంలో మతతత్వ వాదానికి మరింత ఆజ్యం పోసింది. ఆ తరువాత ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు గోల్వాల్కర్%–% ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు హిందూమతానికి శత్రువులని ప్రకటించారు. దీనికి విరుద్ధంగా మహాత్మాగాంధీ%–% హిందువు అంటే అన్ని మతాలను గౌరవించేవాడు అని నిర్వచించారు. ఈ మత రాజకీయాలు ఆదివాసీ సమాజాన్ని క్లిష్ట పరిస్థితిలోకి నెట్టివేశాయి. ఆదివాసులను తమ మతంలో కలుపుకోవడానికి హిందు, క్రిస్టియన్ మతాలు పోటీపడ్డాయి.

# బ్యాంకుఖాతాలతో దందా!




### ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా ఆటకట్టు
### సేవింగ్స్ ఖాతాకు 25వేలు, కరెంటు అకౌంట్‌కు 40వేలు చెల్లింపు
### విదేశీయులతో జట్టు కట్టి నెల్లూరు వాసి మోసాలు

ఒంగోలు క్రైం జూలై 24 (సందేశం టైమ్స్): ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో ప్రజలను మోసగిస్తున్న ముఠా గుట్టును ప్రకాశం పోలీసులు రట్టు చేశారు. అమాయకుల బ్యాంకు ఖాతాలతో లావాదేవీలు నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ప్రకా శం జిల్లా ఎస్పీ ఏఆర్. దామోదర్ కథనం మేరకు.. కాంబోడియాలో ఉం టున్న వైట్, జీమ్మీ, మౌనికలతో నెల్లూరు జిల్లా ఉదయగిరికి చెందిన షేక్ యాసిన్(ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం) చేతులు కలిపాడు. విదేశా ల్లో వినియోగంలో ఉన్న కొన్ని బెట్టింగ్ యాప్‌లను వీరు భారత్‌లో ప్రమోట్ చేశారు. ఈ ముఠా అంతా ఓ టెలిగ్రామ్‌లో గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. అందులో వైట్, జీమ్మీ, మౌనిక, యాసిన్, నెల్లూరుకు చెందిన శ్యామ్, హైదరాబాద్‌లో ఉంటున్న ప్రణీత్‌తో పాటు మరి కొంతమందిని యాడ్ చేశారు. ఈ గ్రూప్ ద్వారా వ్యాపారం ప్రారంభించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడేవారికి మనీ ట్రాన్స్‌ఫర్ చేయడం కోసం చా లా బ్యాంకు ఖాతాలు అవసరం కావడంతో అమాయికులకు వల వేశారు. సేవింగ్స్ అకౌంట్‌కు రూ.25వేలు, కరెంట్ అకౌంట్‌కు రూ.45వేలు ఇస్తామని, ఖాతాదారులు తమ బ్యాంక్ పాస్‌బుక్, డెబిట్ కార్డు అప్పగించాల ని నిబంధన విధించారు. ఈ ఆఫర్‌కు ఆకర్షితుడైన ప్రణీత్ ఒంగోలులో నివాసం ఉంటున్న తన స్నేహితుడు నాయబ్ రసూల్‌కు విషయం చె ప్పాడు. రసూల్ తల్లి మస్తానమ్మ, ఒంగోలు పీర్లమాన్యంలో ఉంటున్న ఆయేషా కలిసి కొంతమందితో కర్ణాటక బ్యాంక్, ఐవోబీ, ఫెడరల్ బ్యాంక్‌ల్లో ఖాతాలు తెరిపించారు. కొంత సొమ్ము ముట్టజెప్పారు. వారి పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు నెల్లూరులో ఉంటున్న చైతన్యకు కొరియర్ ద్వారా చేర్చేవారు. అతను ఆ ఖాతాలకు నెట్ బ్యాంకింగ్‌ను సిద్ధంచేసి నగదు బదిలీలకు వినియోగించేవారు. పక్కా సమాచారంతో కేసును ఛేదించిన ప్రకాశం పోలీసులు 27 బ్యాంకు పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నారు. నాయబ్ రసూల్, ప్రణీత్, ఉదయగిరికి చెందిన సయ్యద్ షహిజాద్, సింగనబోయిన చైతన్య, షేక్.ఖాదర్‌న్నిస్సా, ఆయేషాను అరెస్టు చేశామని ఎస్పీ వెల్లడించారు.

# వైద్య విద్య అడ్మిషన్లకు నూతన మార్గదర్శకాలు



అమరావతి,జూలై 24 (సందేశం టైమ్స్): వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రాంతాల వారీగా ఉన్న నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్ల కాలపరిమితి ముగిసినందున స్థానిక విద్యార్థులతోనే సీట్లు భర్తీ చేయనున్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల హెల్త్ వర్సిటీలు సీట్ల కేటాయింపు ప్రక్రియను వేర్వేరుగా చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అడ్మిషన్లకు సంబంధించి ఇప్పటి వరకూ ఉన్న నిబంధనలకు ఏపీ ప్రభుత్వం సవరణ చేసింది. స్థానిక, స్థానికేతర వ్యత్యాసంతో పాటు ఏయూ, ఎస్వీయూ ప్రాంతాల విద్యార్థులకు సీట్ల కేటాయింపులకు సంబంధించిన సవరణ జీవోను ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు బుధవారం జారీ చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రస్థాయి కాలేజీగా ఉన్న సిద్ధార్థ మెడికల్ కాలేజీలోని సీట్లను 36:42:22 నిష్పత్తిలో ఓయూ, ఏయూ, ఎస్వీయూ ప్రాంతాల వారీగా కేటాయించేవారు. ఇప్పుడు ఓయూ పరిధిలోని విద్యార్థులకు కేటాయించే సీట్లను ప్రభుత్వం రద్దు చేసింది. ఏయూ ప్రాంత విద్యార్థులకు 65.62 శాతం, ఎస్వీయూ పరిధిలో 34.38 శాతం చొప్పున సీట్లను కేటాయించింది.

# 1,18,525 మందికి ఇంజనీరింగ్ సీట్లు



అమరావతి, జూలై 24 (సందేశం టైమ్స్): ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా విద్యార్థులకు తొలి విడత సీట్ల కేటాయించారు. కన్వీనర్ కోటాలో మొత్తం 1,52,246 సీట్లు అందుబాటులో ఉండగా 1,18,525 సీట్లు కేటాయించినట్లు ఈఏపీసెట్ కన్వీనర్ జి.గణేశ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 24 ప్రభుత్వ కాలేజీల్లో 7,708 సీట్లు అందుబాటులో ఉండగా 6,860(88.99శాతం)సీట్లు భర్తీ అయ్యాయి. 210 ప్రైవేటు కాలేజీల్లో 1,32,535 సీట్లు ఉంటే 1,00,773(76.03శాతం)సీట్లు భర్తీ అయ్యాయి. 10 ప్రైవేటు యూనివర్సిటీల్లో 12,003 సీట్లు ఉండగా 10,892(90.74శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తంగా 33,721 సీట్లు మిగిలిపోయాయి. 49 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఒక్క కాలేజీ జీరో అడ్మిషన్ల జాబితాలో మిగిలింది. రెండు కాలేజీల్లో 10లోపు సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. వివిధ కాలేజీల్లో 66 బ్రాంచ్‌ల్లో ఒక్క సీట్లు కూడా భర్తీ కాలేదు. మొత్తంగా కంప్యూటర్ సైన్స్ విభాగంలోనే ఎక్కువ సీట్లు భర్తీ అయ్యాయి. .ఈసెట్‌లో 20,837 మందికి సీట్లుఈసెట్ కౌన్సెలింగ్‌లో 20,837 మందికి సీట్లు కేటాయించినట్లు ఈసెట్ కన్వీనర్ తెలిపారు. 19 యూనివర్సిటీ కాలేజీల్లో 1,800 సీట్లు అందుబాటులో ఉండగా 1,485 సీట్లు భర్తీ అయ్యాయి. 315 మిగిలిపోయాయి. 214 ప్రైవేటు కాలేజీల్లో 34,734 సీట్లు ఉంటే 19,352 భర్తీ అయ్యాయి. 15,382 మిగిలిపోయాయి.

# మాస్టారూ.. మీడియాకు చెప్తా..!

### బ్లాక్ మెయిల్ చేసి.. డబ్బులు గుంజిన విద్యార్థిని
### సుందర కాండలో క్రైమ్ స్టోరీ!




అనంతపురం క్రైం,జూలై 24 (సందేశం టైమ్స్): చదువులకు సాయం చేసిన మాస్టారునే టార్గెట్ చేసింది ఓ విద్యార్థిని తన ప్రియుడితో కలిసి బ్లాక్‌మెయిల్ ( చేసి డబ్బులు గుంజడం ప్రారంభించింది. టార్చర్ భరించలేక మాస్టారు ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు అండగా నిలబడి పోలీసుల వద్దకు తీసుకెళ్లారు. వారు వలవేసి ఇన్నింగ్ స్టూడెంట్‌ని, ఆమె ప్రియుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగరంలోని ఓ పోలీస్ స్టేషన్. పరిధిలో కొన్నాళ్లుగా జరుగుతున్న ఈ వ్యవహారం క్లైమాక్స్‌కి చేరుకుంది. బాధిత మాస్టార్ స్నేహితులు తెలిపిన మేరకు, నగరంలోని కాలేజీలో చదివే విద్యార్థినికి ఓ లెక్చరర్ అండగా నిలిచారు. కొన్నేళ్ల నుంచి ఆర్థిక సాయం చేస్తున్నారు. బాగా చదువుకునేందుకు పలు సూచనలూ చేశారు. ఫీజు కట్టేందుకు ఇబ్బందిగా ఉంది అంటే. ఇటీవల రూ.25 వేలు ఇచ్చారు. మాస్టార్ ఉదారత గురించి తెలుసుకున్న ఆ విద్యార్థిని బాయ్ ఫ్రెండ్.. మరింత డబ్బు గుంజేందుకు ప్లాన్ చేశాడు. దీనికోసం సానుభూతి కోణాన్ని కాకుండా, బ్లాక్‌మెయిల్ చేయాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారు. ఆ లెక్చరర్‌కి ఫోన్ చేసిన విద్యార్థిని బాయ్ ఫ్రెండ్, 'అసభ్యంగా ప్రవరిస్తున్నారట. వేధిస్తున్నారట అని బెదిరించాడు. తాను అలాంటివాడిని కాదని లెక్చరర్ వాపోతే.. విద్యార్థినిని కాన్ఫరెన్స్‌లోకి తీసుకుని, ప్లాన్ ప్రకారం ఆరోపణలు చేయించాడు. కాల్ రికార్డు చేశామని, మీడియాకు ఇస్తామని బెదిరించాడు. దీంతో లెక్చరర్ బెంబేలెత్తిపోయారు. ఇదే అదనుగా డబ్బులు గుంజడం ప్రారంభించారు విడతలవారీగా సుమారు రూ.1.50 లక్ష లాగేశారు. ఇటీవల ఫోన్ చేసి రూ.1.50 లక్షలు ఇవ్వాలని బెదిరించారు.

# వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు



జూలై 24 (సందేశం టైమ్స్): కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఇటీవల సంచలనం రేపిన వ్యభిచారం కేసులో ఎస్పి బిందు మాధవ్ ఆదేశాల మేరకు సాయంత్రం డిఎస్పి శ్రీహరిరాజు ఆధ్వర్యంలో పోలీసులు వ్యభిచార గహాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేసినట్టు డిఎస్పి తెలిపారు. వక్కలంక వారి వీధి, మసీదు వీధి, కట్టమూరు పుంత ప్రాంతాలలో ఒకేసారి వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో మసీదు వీధికి చెందిన ఒక మహిళను, కట్టమూరు పుంతకు చెందిన ఒక మహిళను మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లలో ఇద్దరు వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళలకు సంబంధించిన అంశం వైరల్ అయ్యిందన్నారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇద్దరు పోలీసుల సస్పెండ్‌వ్యభిచార గహ నిర్వాహకురాలికి సహకరిం చారనే అభియోగాలపై కానిస్టేబుల్, హోమ్‌గార్డును సస్పెండ్ చేసినట్టు ఎస్పి బిందు మాధవ్ తెలిపారు.

# 2 నెలల్లో ఓఆర్ఆర్ ఆర్థిక ప్రతిపాదనలు!

శరవేగంగా అడుగులు వేస్తున్న ఎన్‌హెచ్ యంత్రాంగం


%క్షేత్ర స్థాయిలో సర్వేలో నిమగ్నమైన కన్సల్టెన్సీ సంస్థ

వెడల్పు రెట్టింపు కావడంతో భూ సేకరణ వ్యయమూ రెండింతలు

భూమి కోసం 5,200 కోట్లు... మొత్తం అంచనా వ్యయం 21 వేల కోట్లు

అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు

విద్యుత్ టవర్ల ఎత్తు పెంచాలని ట్రాన్స్‌కో, పవర్ గ్రిడ్‌లకు సూచన



జూలై 24 (సందేశం టైమ్స్): విజయవాడ): అమరావతి అవుటర్ రింగ్ రోడ్డును(ఓఆర్ఆర్) 140 మీటర్లకు విస్తరించి, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పట్టాలెక్కించడానికి జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్) శరవేగంగా అడుగులు వేస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన తొలి అడుగు... ఆర్థిక ప్రతిపాదనల(ఫైనాన్షియల్ ప్రపోజల్స్) రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తోంది.
మరావతి డివిజన్ ఎన్‌హెచ్ అధికారులు గతంలో 70 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్ నిర్మాణానికి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించారు. వాటిలో ప్రధానంగా భూ సేకరణ, నిర్మాణ వ్యయం అంతర్భాగంగా ఉంటాయి. ప్రాజెక్టుకు మొత్తంగా రూ.16,200 కోట్లు ఖర్చవుతుందనీ, అందులో భూ సేకరణకు రూ.2,600 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. తాజాగా ఓఆర్ఆర్ వెడల్పును 140 మీటర్లకు విస్తరించడానికి కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో తిరిగి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించాల్సి వచ్చింది. రెట్టింపు భూ సేకరణ చేయాల్సి ఉండటంతో అందుకు గతంలో కేటాయించిన దానికంటే రెట్టింపు... అంటే సుమారుగా రూ.5,200 కోట్లు వ్యయం అవుతుందని భావిస్తున్నారు. దీనితోపాటే సహజంగానే నిర్మాణ ఖర్చు కూడా పెరుగుతుంది. మొత్తం మీద 140 మీటర్ల వెడల్పున ఓఆర్ఆర్‌ను విస్తరించాలంటే సుమారుగా రూ.21 వేల కోట్లు వ్యయాన్ని ఎన్‌హెచ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కన్సల్టెన్సీ సంస్థ సర్వే రిపోర్టులను క్రోడీకరించి, రెండు నెలల్లోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఎన్‌హెచ్ అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే క్షేత్ర స్థాయిలో పనులకు శ్రీకారం చుడతారు..అమరావతి ఓఆర్ఆర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు. దీనిని పట్టాలెక్కించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని పలు శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌హెచ్ అధికారులు ఇప్పటికే ఆయా కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. తొలిగా... కేంద్ర పర్యావరణ శాఖ ఉన్నతాధికారులకు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు అనుమతుల కోసం లేఖ రాశారు. వారికి పంపించాల్సిన వాయు, ధ్వని, నీటి కాలుష్యాలకు సంబంధించిన నివేదికలనూ సిద్ధం చేస్తున్నారు. అత్యంత కీలకమైనది అటవీ భూముల అంశం. కేంద్ర అటవీశాఖ అధికారులకూ ఆమేరకు ఎన్‌హెచ్ అధికారులు లేఖ రాశారు. అటవీ విస్తీర్ణంలో అలైన్‌మెంట్ పరిధి వరకు సరిహద్దులను ఆశాఖ నిర్ణయించాల్సి ఉంటుంది. ఎంత విస్తీర్ణం పోతుందో అంతమేర రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా అడవిని అభివృద్ధి చేసేందుకు భూములు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ భూములను జిల్లా ఫారెస్ట్ అధికారి (డీఎఫఓ) పరిశీలించి సూటబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని జల వనరుల శాఖకూ ఎన్‌హెచ్ అధికారులు లేఖ రాశారు. ఓఆర్ఆర్ అలైన్‌మెంట్ పరిధిలోని కాలువలు, ఇతర జల వనరులను గుర్తించాలని కోరారు. అవసరమైతే కాలువలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాల్సి ఉంటుంది. విజయవాడ పశ్చిమ బైపాస్ ఇబ్బందులను దృష్టిలోఉంచుకుని విద్యుత్ లైన్ల అలైన్‌మెంట్ మార్చకుండా ఎక్కడికక్కడ టవర్ల ఎత్తు పెంచాలని పీజీసీఐఎల్, ట్రాన్స్‌కో అధికారుల కు ఎన్‌హెచ్ అధికారులు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే త్వరలో గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు.

# 3,600 అడుగుల జాతీయ పతాకం



ఒంగోలు కల్చరల్,జూలై 24 (సందేశం టైమ్స్): గిన్నిస్ బుక్‌లో రికార్డు సాధించే లక్ష్యంతో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ రూపొందించిన అతిపెద్ద భారత జాతీయ పతాకాన్ని బుధవారం ఒంగోలులో ప్రదర్శించారు. 4వేల మంది విద్యార్థులు భారతమాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, మేయర్ గంగాడ సుజాత, వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాశరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపీఈఆర్‌సీ చైర్మన్ పోస్టును ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పండి



అమరావతి జూలై 24 (సందేశం టైమ్స్): ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) చైర్మన్ పోస్టును ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సహా పలువురికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబరు 17కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఏపీఈఆర్‌సీ చైర్మన్ పోస్టును భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ దొంతిరెడ్డి నరసింహారెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్. ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఈ పోస్టు భర్తీకి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించేందుకు సమయం కోరారు.

# శ్మశానాన్ని వదల్లే..



పలాసరూరల్, జూలై 24 (సందేశం టైమ్స్): మండలంలోని తర్లాకోటలో శ్మశానం ఆక్రమణకు గురవుతోంది. గతంలో 127/18 సర్వే నెంబరులో 29 సెంట్ల విస్తీర్ణంలో శ్మశానం ఉండగా, ఇప్పుడు ఆక్రమణలతో కేవలం 9 సెంట్లు మాత్రమే మిగిలింది. పూర్వకాలం తర్లాకోట సంస్థానాధీశులు ఈ భూమిని శ్మశానంగా వినియోగించుకునేవారు. దీన్ని స్థానికులు రాజుల శ్మశానంగా పిలుస్తుంటారు. అయితే, నాలుగేళ్ల కిందట ఈ భూమిపై ఓ బడా బాబుతో పాటు సామాన్య వ్యాపారుల కళ్లుపడ్డాయి. అప్పటి నుంచి శ్మశానం భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో గతంలో 29 సెంట్లు ఉన్న శ్మశానం ఇప్పుడు తొమ్మిది సెంట్లు మాత్రమే ఉంది. దీనిపై ఇటీవల గ్రామస్థులు డీటీకి ఫిర్యాదు చేశారు. కనీసం తర్లాకోట సంస్థానాధీశుల శ్మశానమైనా నాటి ఆనవాళ్లుగా భావించి రక్షించాలని ఆ వినతిలో పేర్కొన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ ఎన్.కళ్యాణచక్రవర్తిని వివరణ కోరగా.. రాజుల శ్మశానం ఆక్రమణపై గ్రామస్థులు వినతిపత్రం అందించారని, ఆ స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

# వారంలో ఒక్కరోజు కూడా చెత్త తీయరు మేడం..!

ఒంగోలులోని కోటవీధిలో మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

కలెక్టర్‌కు ప్రజల ఫిర్యాదు

%నగరంలో అన్సారియా ఆకస్మిక పరిశీలన

పారిశుధ్యం అధ్వానంపై అధికారులపై ఆగ్రహం



ఒంగోలు కార్పొరేషన్‌జూలై 24 (సందేశం టైమ్స్): ఒకరోజు కాదు.. రెండు రోజులు కాదు మేడం.. వారం రోజులకు ఒకసారి కూడా చెత్త తీయడం లేదు. ఇళ్లలోకి తీసుకెళ్లరు.. కాలువల్లో మురుగు తొలగించరు! అడిగితేపట్టించుకోరు. ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. నాలుగు నెలల నుంచి పారిశుధ్యం గురించి పట్టించుకున్నవారే లేరు' అని పలువురు నగరవాసులు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. శానిటేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు నగరంలో కలెక్టర్ బుధవారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కోట వీధి, బలరాం కాలనీ, మిలటరీ కాలనీ, దిబ్బల రోడ్ తదితర ప్రాంతాల్లో తిరిగారు. ఈ సందర్భంగా పారిశుధ్యం ఎలా ఉంది అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నీసం వారానికి ఒకరోజు కూడా ఇళ్లలో చెత్త తీసుకెళ్లడం లేదని, కాలువలు బాగుచేయడం లేదని కలెక్టర్‌కు వారు ఫిర్యాదు చేశారు. దీంతో శానిటేషన్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా, కార్మికులు సమ్మెలో ఉన్నారనే సమా?ధానం రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె ఈ పదిరోజులే కదా.. ఐదారు నెలల నుంచి చెత్త తీయడం లేదని ప్రజలు చెబుతున్నారని ప్రశ్నించారు.

# టమోటా పంటకు వాన దెబ్బ ..!

సోమలలో వర్షంతో దెబ్బతిన్న టమోటా తోట

ధరలున్నా కాయలు దెబ్బతినడంతో ఆందోళనలో రైతాంగం



సోమలజూలై 24 (సందేశం టైమ్స్): ఇటీవల కురిసిన వర్షాలకు టమోటా తోటలు బాగా దెబ్బతిన్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి సాగు చేస్తే వర్షం ప్రభావంతో కోతలు చేయకుండానే దెబ్బ తిన్నాయి.సోమల మండలంలోనే దాదాపు 400 ఎకరాల్లో ఏప్రిల్, మే నెలల్లో నాటిన టమోటా రైతులు నష్టపోయారు.ఇన్నాళ్లు టమోటా ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఇప్పుడు వర్షం దెబ్బతో పచ్చని తోటల్లో ఆకులు రాలిపోతున్నాయి. బీడపీడలు వ్యాప్తి చెంది కాయలపై నల్లని మచ్చలు, పగుళ్ల రావడంతో పండిన పంటను మార్కెట్‌కు తరలించలేక పొలాల వద్దే వదిలేస్తున్నారు.మూడు రోజులుగా టమోటా ధరలు పెరిగి 15 కిలోల బాక్సు ధర 600 రూపాయలకు చేరుకుంది. అయితే తోటల్లో ఉన్న పంటను మార్కెట్‌కు తరలిస్తే నాణ్యత లేని కాయలు కావడంతో రూ.100 లోపు ధర పలుకుతోంది. పుంగనూరు, పలమనేరు మార్కెట్‌కు రవాణా ఖర్చులే బాక్సుకు రూ.20 చెల్లించాలి. కమీషన్ 10శాతం వసూలు చేస్తారు. ఈ ధరకు పెట్టుబడి సైతం దక్కదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమోటా సాగుకు ఎకరానికి రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. స్థిరమైన ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనికి తోడు వర్షంతో దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందే పరిస్థితి లేదని తెలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానశాఖ అధికారులు స్పందించి టమోటా పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అవయవమార్పిడి హోదా ఇవ్వండి



అమరావతి,జూలై 24 (సందేశం టైమ్స్): రాష్ట్రంలోని వంద పడకల ప్రభుత్వ బోధనాసుపత్రులను అవయవమార్పిడి కేంద్రాలుగా గుర్తించేలా, ఆ హోదా కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ 2016లో దాఖలైన పిల్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిల్‌పై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2016లో పిల్ దాఖలైతే ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవమార్పిడికి అవకాశం కల్పించడం ద్వారా అవయవమార్పిడి ముఠాలను కట్టడి చేయవచ్చని పేర్కొంటూ విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.

# పడవ బోల్తాపడి మత్స్యకారుడి మృతి



రోదిస్తున్న కుటుంబ సభ్యులు, గజేంద్ర (ఫైల్)

గార/రూరల్‌జూలై 24 (సందేశం టైమ్స్): అప్పటి వరకు తమతో ప్రయాణించి చేపల వేట చేసిన వ్యక్తి విగతజీవిగా మారడాన్ని తోటి మత్స్యకారులు జీర్ణించుకోలేకపోతున్నారు. భర్త తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని.. ఇక తమ కు దిక్కెవరంటూ మృతుడి భార్య రోదిస్తున్న తీరు అందరినికంటతడి పెట్టించింది. పొట్టకూ టి కోసం సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు బోటు బోల్తాపడడంతో మృతి చెందిన ఘటన బందరు వానిపేట గ్రామంలో చోటు చేసు కుంది. గార ఎస్ఐ సీహెచ్ గంగరాజు తెలిపి న వివరాల ప్రకా రం.. బందరు వానిపేటకు చెం దిన బడి గజేంద్ర (55), పుక్కల కృష్ణ, గుళ్ల ప్రసాద్, పుక్కల లక్ష్మణ, మైలపిల్లి సూర్యనారాయణ కలిసి పడవపై వేకువజామున చేపలవేటకు సముద్రంలోకి వెళ్లారు. వేట ముగించుకొని తిరిగి వస్తుండగా అలల ఉధృతికి పడవ బోల్తా పడింది. దీంతో పడవలో ఉన్న వారంతా నీటిలోకి పడిపోయారు. ఐదుగురూ సముద్రంలో ఈదుకుంటూ ఒడ్డుకు వస్తున్న సమయంలో గజేంద్రకు ఆయాసం వచ్చింది. దీంతో ఈదలేక మునిగిపోవడాన్ని మిగతా మత్స్యకారులు గమనించారు. అతను ఉన్న ప్రదేశానికి వెళ్లి నీటిలో మునిగిపోయిన గజేంద్రను బయటకు తీసి చూసేసరికి ప్రాణంపోయింది. గజేంద్ర మృతదేహాన్ని పట్టుకొని ఈదుతూ, ఒకరికొకరు సహకరించుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గజేంద్రకు భార్య పోలమ్మ, ముగ్గురు కుమార్తెలతోపాటు దివ్యాంగుడైన కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం అయింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భార్యను దూరం చేస్తోందని.. అత్తను కడతేర్చాడు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దారు, సీఐ
స్వర్ణముఖినదిలో మృతదేహం పూడ్చివేత

నాయుడుపేట టౌన్,జూలై 24 (సందేశం టైమ్స్): భార్యను తన నుంచి దూరం చేస్తోందని భావించి అత్తను హత్య చేశాడా అల్లుడు. ఈ ఘటన నాయుడుపేటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నాయుడు పేట మండలం అయ్యప్పరెడ్డిపాళెంలోని సగుటూరు చెంగమ్మకు ముగ్గురు కుమార్తెలు. మూడో కుమార్తె స్వాతిని పండ్లూరు గ్రామానికి చెందిన వెంకయ్యకు ఇచ్చి వివాహం చేసింది. వీరిద్దరూ చెంగమ్మ ఇంటి వద్దే ఉంటున్నారు. వీరికి ఒక కుమార్తె. కొంతకాలంగా తన నుంచి భార్యను దూరం చేస్తోందని చెంగమ్మ మీద వెంకయ్య కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో నెల్లూరులో ఉన్న మరో కుమార్తె వద్దకు వెళ్లిన చెంగమ్మ మంగళవారం మధ్యాహ్నం తిరిగి నాయుడుపేటకు వచ్చింది. బస్టాండ్‌లో దిగిన ఆమెను వెంకయ్య తన ఆటోలో ఎక్కించుకొని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని స్వర్ణముఖినది వద్ద ఉన్న నర్సరీ సమీపంలోకి తీసుకెళ్లాడు. అక్కడ వారిద్దరి మధ్య చిన్నపాటి వివాదం జరిగింది. వెంకయ్య తన దగ్గర ఉన్న కత్తితో చెంగమ్మ(45) గొంతుకోసి హతమార్చాడు. మృతదేహాన్ని అక్కడే వదిలేసి ఆటో తీసుకొని వెళ్లిపోయాడు. రాత్రి 10 గంటల సమయంలో పార తీసుకెళ్లి గుంట తవ్వి మృతదేహాన్ని పూడ్చిపెట్టాడు. ఈ ప్రాంతానికి సమీపంలో బుధవారం ఉదయం వెంకయ్య సంచరిస్తుండగా చెంగమ్మ బంధువులకు అనుమానం వచ్చి ప్రశ్నించారు. దేహశుద్ధి చేసి గట్టిగా నిలదీయడంతో చెంగమ్మను హతమార్చిన విషయం వెల్లడించాడు. కుటుంబసభ్యులు, బంధువులు పోలీసులకు సమాచారమిచ్చారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సాయంత్రం తహసీల్దారు రాజేంద్ర సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు వెంకయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



కలకడ:జూలై 24 (సందేశం టైమ్స్): బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీవో భానుప్రసాద్ గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ గరుడప్పగారిపల్లి లో ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలను తనిఖీల నిర్వహణలో భాగంగా ఉదయం తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో ముచ్చటించి విద్యపై ఆరా తీసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించినట్లు తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు ఈ ఏడాది అందవలన పుస్తకాలు, నోటుబుక్కులు, తదితర వస్తువులు అందినవా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల, హాజరు పరిశీలించి, రికార్డులను తనిఖీలు చేసినట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది సమయపాలన పాటించి, విధులకు హాజరుకావాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం గురువారం ఉదయం మెనూ ప్రకారం వడ్డించిన ఉప్మాను విద్యార్థులతో కలిసి భోంచేసి సంతృప్తిని వ్యక్తం చేసిన తెలిపారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయిషా, పంచాయతీ కార్యదర్శి నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# మాక్‌డ్రిల్‌లో అపశ్రుతి



జూలై 24 (సందేశం టైమ్స్): ఓ సంస్థలో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో భాగంగా పేల్చిన బాంబు నుంచి శకలం రోడ్డుపై ఉన్న బాలికకు తగలడంతో గాయమైంది. ఈ సంఘటన ఆటోనగర్ బీడీఎల్ (భారత్ డైనమిక్స్ లిమిటెడ్) సంస్థలో మంగళవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి.


రాత్రి మాక్ డ్రిల్ నిర్వహించనున్నామని బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆటోనగర్ బీడీఎల్ అధికారులు దువ్వాడ పోలీసులకు లేఖ రాశారు. దీంతో యాదవజగ్గరాజుపేట నుంచి ఫకీరుతఖ్యా మార్గంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఆ రహదారిలో వాహనాలను బీడీఎల్ ప్రధాన గేటుకు ఇరువైపులా కొద్దిదూరంలో నిలిపివేశారు. మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న సమయంలో దువ్వాడకు చెందిన బొమ్మిడి సురేంద్రవర్మ భార్య పద్మజ, కూతురు మనస్వి (8), కుమారుడు సాకేత వర్మతో కలసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పోలీసులు రోడ్డుపై నిలిపివేశారు. అదే సమయంలో సంస్థలో చేపట్టిన పేలుళ్లతో ఓ బాంబు శకలం సురేంద్రవర్మ చేతిని తాకి, అతని కుమార్తె మనస్వి కుడి బుగ్గను చీల్చుకుంటూ వెళ్లిపోయింది. పాపను హుటాహుటిన దువ్వాడ రైల్వేస్టేషన్ రోడ్డులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ ఘటనలో పాపకు రక్తం కారుతుండడంతో అక్కడ విధుల్లో ఉన్న పోలీసుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ విషయమై బుధవారం ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు సమాచారం ఇచ్చారు. ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించారు. పోలీసుల వ్యవహారశైలిపై మండిపడ్డారు. చిన్నారికి గాయమైనా స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ అంశాన్ని కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకువెళ్లానన్నారు. బీడీఎల్ అధికారులపై కేసు నమోదు చేయకపోవడం సరికాదన్నారు.

# విద్యుత్ షాక్‌తో కౌలురైతు మృతి



రెంటచింతలజూలై 24 (సందేశం టైమ్స్): పొలంలోని బోరు మోటారును స్టార్ట్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కౌలురైతు మృత్యువాతపడ్డాడు. మండలం కేంద్రమైన రెంటచింతలలోని ఏడుమంగళం వాగువద్దన జరిగిన ఘటనపై ఎస్ఐ నాగార్జున వివరాల ప్రకారం.. మండలంలోని మంచికల్లు గ్రామానికి చెందిన బొమ్మనబోయిన నరసింహారావు (42) రెంటచింతల పరిసర ప్రాంతాల్లో 30 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేపట్టాడు. పొలానికి వెళ్లిన ఆయన మాగాణి పొలంలోని మోటారు బోరును స్టార్ట్ చేయడానికి ప్రయత్నిస్తుండగా ఆయన చేయి పొరపాటున ప్యానల్ బాక్స్‌కు తగలడంతో విద్యుత్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# మాచర్ల ఆస్పత్రిలో మరో 3 డయాలసిస్ బెడ్లు



మాచర్లజూలై 24 (సందేశం టైమ్స్): మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ విభాగంలో ప్రస్తుతం 7 బెడ్లు ఉండగా రోగుల సంఖ్య ఎక్కువ ఆవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సూచనల మేరకు మరో 3 బెడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామని పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టరు ఎం.ప్రసూన తెలిపారు. ఉదయం ఆమె స్థానిక ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. మాచర్లలో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రసవం కోసం వచ్చే మహిళలను ముందుగానే వైద్యశాల్లో చేర్చుకుని నోప్పులు రాగనే డెలివరి చేసేందుకు గర్భంతో ఉండే మహిళలకు వైద్యశాలలోనే వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. రోజు వారి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు వెయింటింగ్ రూమ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. సిటి స్కాన్ కూడా ఉచితంగా చేసేందుకు ప్రవేట్ డయాగసిస్ సెంటర్లతో చర్చించి ఎంఓయు చేసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులు తమ ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులతో వస్తే వారిక ఆయుష్మన్ భారత్ కార్డులు ప్రాసెస్ చేసి ఇస్తారన్నారు. ఈ కార్డుల వలన రోగి తన ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వం దగ్గర ప్రొఫైల్ క్రియేట్ అవుతుందని, రోగి సంవత్సరం తర్వాత వచ్చినా వారి ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లు అంచానా వేసి వైద్యం అందిస్తారని వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు వలన ప్రజలు దేశ వ్యాప్తంగా వైద్య సహాయం పొందవచ్చునని చెప్పారు. మాచర్ల పట్టణంలోని అన్ని వర్గాల పెద్దలు, సంస్థల వారితో ప్రభుత్వ వైద్యశాలలో అందించే వైద్యం గురించి వివరిస్తామని, వారంతా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 100 పడకల వైద్యశాలకు స్థల సేకరణ ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే ప్రమోషన్స్, నూతన నియమాకాల్లో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలోని ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. డయాలసిస్ విభాగాన్ని నిర్వహించే ఆపోలో సంస్థ రాష్ట్ర మేనేజర్ మధుకిరణ్ మాట్లాడుతూ డయాలసిస్ యూనిట్స్ ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటామని, ఆగస్టు 15 నాటికి మరో 3 బెడ్లు ఏర్పాటు చేస్తామని వివరించారు.

# బడికి వాన గండం



ప్రత్తిపాడు జూలై 24 (సందేశం టైమ్స్): మండలంలోని వంగిపురం మండల పరిషత్ పాఠశాల (బి.ఎఫ్.ఎస్)ను గత ప్రభుత్వ హయాంలో నాడు–నేడు పనుల్లో భాగంగా తీర్చిదిద్దారు. అయితే అవన్నీ హంగులే మినహా సమస్యల పరిష్కారం కాదని నాటి వర్షంతో తేటతెల్లమైంది. వర్షపడిన ప్రతి సందర్భంలోనూ ఈ పాఠశాలల తరగతి గదుల్లోకి దాదాపు మోకాళ్లలోతు నీరు వస్తుంటుంది. వీటిని మోటార్లతో బయటకు తోడించినా మళ్లీ ఊరతాయి. ఎండలు వచ్చేవరకూ ఇదే దుస్థితి. కొన్నేళ్లపాటు ఇలాంటి దుస్థితిని అనుభవిస్తున్న పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులను తల్లిదండ్రులు ఇతర ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసినా విద్యార్థుల సంఖ్య పెరగకపోగా తగ్గుదలే కనిపిస్తోంది. తల్లిదండ్రులు ఇళ్లకు వెళ్లి ఎంత నచ్చజెప్పినా వారి పిల్లల్ని తమ బడిలో చేర్చడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాఠశాల భవనాన్ని కూల్చేసి మెరుగైన వసతులతో కొత్త భవనాలు నిర్మిస్తే పిల్లల్ని చేర్పిస్తామని స్థానికులు అంటున్నారు.

# సైబరాబాద్‌లో భారీ వాహనాల ఎంట్రీపై ఆంక్షలు




హైదరాబాద్ సిటీ:జూలై 24 (సందేశం టైమ్స్): భారీ వాహనాల రాకపోకలపై సైబరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. రద్దీ సమయాల్లో రోడ్లపైకి భారీ వాహనాలు రావడం వల్ల తరచూ ట్రాఫిక్ జామ్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇటీవల ప్రధాన రోడ్లపై భారీ వాహనాలు బ్రేక్‌డౌన్ కావడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై డీసీఎం ఆగిపోవడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వాహనాన్ని అక్కడి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.డీసీఎం, రెడీమిక్స్ వాహనాలను ఉదయం 11.30 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అనుమతిస్తామని, తిరిగి రాత్రి 10.30 నుంచి ఉదయం 7.30 గంటల మధ్య రాకపోకలకు అనుమతి ఉంటుందని పోలీసులు తెలిపారు. ముందస్తు అనుమతి ఉండే రెడీమిక్స్ కాంక్రీట్ వాహనాలు, సీ అండ్ డీ వాహనాలను అన్ని మార్గాల్లో అనుమతిస్తామన్నారు.హైదరాబాద్ మహానగరానికి నిత్యం వివిధ రాష్ట్రాలు, నగరాల నుంచి వేలాది ప్రైవేట్ బస్సులు వచ్చి వెళ్తుంటాయి. వీటిని రాత్రి 10.30 నుంచి ఉదయం 7 గంటల మధ్య అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్ మీదుగా రాకపోకలు సాగిస్తూ రేడియల్ రోడ్లపై తక్కువ దూరం ప్రయాణించే బస్సులకు మినహాయింపు ఉంటుందన్నారు.

# ఆదిలాబాద్‌లో యూరియా కోసం రైతుల తిప్పలు..



ఆదిలాబాద్:జూలై 24 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో అన్నదాతలకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు. ఓవైపు వర్షాలు పడుతున్నా రైతులు లైన్లలో నిల్చుంటున్నారు. తాజాగా ఆదిలాబాద్‌లో అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ముందు యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. జిల్లాలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నడంతో రైతులు ఎరువుల కోసం విక్రయ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు.. గురువారం ఉదయం ఆదిలాబాద్ సొసైటీకి భారీ సంఖ్యలో రైతులు ఎరువుల కోసం వచ్చారు. 440 యూరియా సంచులు మాత్రమే పంపిణీ చేసిన అధికారులు మిగతా రైతులు మిగతా రైతులను ప్రైవేటు డీలర్ల వద్దకొనుగోలు చేయాలని సూచించారు. దీంతో రైతులు ప్రైవేట్ దుకాణం డీలర్ల వద్ద వెళ్లి కొనుగోలు చేశారు.

# అంగన్‌వాడీ సెంటర్‌లో ఊడిపడిన సీలింగ్ ఫ్యాన్.. బాలుడికి గాయాలు



కుభీర్, జూలై 24 (సందేశం టైమ్స్): నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని కసర అంగన్‌వాడీ కేంద్రంలో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడి జాదవ్ విరాజ్ అనే మూడు సంవత్సరాల బాలుడికి గాయాలు కాగా ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ఈ ఘటన సాయంత్రం జరుగగా బాధిత కుటుంబ సభ్యులు అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేయడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సీలింగ్ ఫ్యాను ఊడిపడంటతో జాదవ్ విరాజ్ అనే మూడేళ్ల బాలుడి తలకు గాయమైంది. ఆయా లక్ష్మి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన భైంసా లోని ప్రైవేట్ దవాఖానకు తీసుకువెళ్లారు.

# వాగులో చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు



మహబూబాబాద్ :జూలై 24 (సందేశం టైమ్స్): : మహబూబాబాద్ జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా, కొత్తగూడ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గల రాళ్ల తిట్టే వాగు గత రెండు రోజులకు కురుస్తున్న వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. %వాగులో చేపల వేటకు వెళ్లిన ఆగబోయిన నరేష్(30) అనే యువకుడు వరద ఉధృతికి గల్లంతయ్యాడు. నరేష్ ఆచూకీ కోసం పోలీసులు, గ్రామస్తులు కలిసి గాలింపు చర్యలు ముమ్మరం.

# డిసెంబరు కల్లా ఉప్పుగూడ రెడీ..

## - అమృత్‌భారత్ పథకం కింద.. రూ.26.81కోట్లతో స్టేషన్ పునరాభివృద్ధి పనులు




హైదరాబాద్ సిటీ:జూలై 24 (సందేశం టైమ్స్): హైటెక్ హంగులతో ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ను ఆధునీకరిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకంలో భాగంగా రూ.26.81 కోట్లతో ఈ స్టేషన్‌లో చేపట్టిన పునరభివృద్ధి పనులు డిసెంబరు ఆఖరుకల్లా పూర్తి కానున్నాయని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. జంట నగరాల్లోని రైల్వే ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పాటు, మరింత సౌలభ్యాన్ని అందించడానికి వీలుగా స్టేషన్లో నిర్మాణపనులు చేపట్టారు. నగరానికి దక్షిణ భాగంలో ఉన్న ఉప్పుగూడ రైల్వేస్టేషన్.. ఫలక్‌నుమా – కాచిగూడ సెక్షన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు సేవలు అందిస్తోంది.ఈ స్టేషన్ నుంచి రోజుకు సగటున 5,000 మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు బయల్దేరి వెళ్తుంటారు. ముఖ్యంగా హైటెక్ సిటీ, లింగంపల్లి వంటి పశ్చిమభాగంలోని ప్రాంతాల వైపు ఉపాధి, వ్యాపారం కోసం వెళ్తుంటారు. పలు దూరప్రాంత రైళ్లు 50 వరకు, సబర్బన్ రైళ్లు రోజూ ఈ స్టేషన్‌కు వచ్చిపోతుంటాయి. పునరుద్ధరణ పనుల్లో భాగంగా చేపట్టిన వెయిటింగ్ హాల్ ఆధునికీకరణ, 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి గిర్డర్ల ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. పార్కింగ్ షెడ్లకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, లిఫ్టులు, ఎస్కలేటర్‌ల షీటింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

# నేడు అత్యంత భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..




జూలై 24 (సందేశం టైమ్స్): వర్షాకాలంలోనూ మొన్నటిదాకా భానుడి భగభగలు చూశాం. అయితే రెండు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విరివిగా కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలోని చాలా జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అయితే గురువారం కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు కూడా జారీ చేశారు..తెలంగాణలో గురువారం అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తూర్పు, పశ్చిమ ద్రోణి ప్రభావంతో ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా ఆదిలాబాద్, కుమురం భీమ్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. ఈ జిల్లాలకు ఆరెంట్ అలెర్ట్ జారీ చేశారు. అదేవిధంగా మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, హనుమకొండ, వరంగల్, జనగామ, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఇక హైదరాబాద్‌తో సహా మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# నిన్న కల్తీ కల్లు.. నేడు కల్తీ మద్యం



హైదరాబాద్, జూలై 24 (సందేశం టైమ్స్): మొన్నటి వరకు గంజాయి, డ్రగ్స్.. నిన్న కల్తీకల్లు కేసులతో సతమతమైన ఎక్సైజ్ శాఖను ఇప్పుడు కల్తీ మద్యం కలవరపెడుతోంది. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే రెక్టిఫైడ్ స్పిరిట్(ఆర్ఎస)తో యథేచ్ఛగా కల్తీమద్యాన్ని తయారు చేస్తున్నారు. దానికి వేర్వేరు బ్రాండ్ల వారీగా నకిలీ లేబుళ్లు, స్టిక్కర్లను అంటిస్తూ.. విక్రయాలు సాగిస్తున్నారు. మూడ్రోజుల క్రితం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంలోని ఒక రైస్‌మిల్లులో పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారీ కేంద్రం గుట్టు రట్టయిన నేపథ్యంలో.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ తరహా దందాపై దృష్టిసారించారు. మేళ్లచెరువు రైస్ మిల్లులో 8 నెలలుగా కల్తీ మద్యం తయారవుతున్నట్లు అధికారులు తేల్చారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్యూరియస్ లిక్కర్ దందా నడిపి, అక్రమార్జనకు పాల్పడిన ముఠాలోని కొందరు తెలంగాణకు మకాం మార్చారు. వారి నుంచి 38 కార్టన్ల ఎంసీ విస్కీ క్వార్టర్ సీసాలు, 11,800 ఖాళీ బాటిళ్లు, 42.8 కిలోల మూతలు, 7,814 లేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్‌శాఖ అధికారులు విచారణ జరపగా.. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫార్మా కంపెనీ నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్‌ను కొనుగోలు చేసి.. కల్తీ మద్యం తయారు చేసినట్లు తేలింది. అలా తయారు చేసిన మద్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని బెల్టు షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. గతంలోనూ ఇబ్రహీంపట్నం, భువనగిరి, రామన్నపేట, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో రాయల్‌స్టాగ్ విస్కీ తాగిన వారికి కడుపు నొప్పి వచ్చిందనే ఫిర్యాదులపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక కమిటీ వేసి, విచారణ జరిపితే.. ఒడిసాలోని టోంగ్ జిల్లాలోని కల్తీ మద్యం తయారీ యూనిట్ ద్వారా రాష్ట్రానికి ఆ సరుకు వచ్చినట్లు తేల్చారు.

# కన్నతండ్రి.. కర్కోటకుడై..!


## అకారణంగా చిన్నారి ముఖంపై కాలుతో తన్నుతూ దండన భార్య వారించినా దుర్మార్గం.. ఆ వీడియో వాట్సాప్ స్టేట్‌సగా నెట్‌లో వైరల్ అవడంతో వెలుగులోకి.. కేసు నమోదు కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో ఘటన



బూర్గంపాడు, జూలై 24 (సందేశం టైమ్స్): బుద్ధిగా హోంవర్క్ చేసుకుంటున్న బాలిక పట్ల కన్నతండ్రి మూర?ంగా ప్రవర్తించాడు. అకారణంగా ఆమెను దండించాడు. భార్య అడ్డుపడినా పదే పదే చిన్నారి బిగ్గరగా రోదిస్తున్నా ఆమె ముఖంపై కాలుతో తన్నాడు! పైగా ఆ దృశ్యాలను తన వాట్సాప్ స్టేట్‌సగా పెట్టుకున్నాడు. కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఈ ఘటన జరిగింది. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంకు చెందిన రమేశ్ అనే వ్యక్తి సారపాక ఐటీసీ కర్మాగారంలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని భార్య భవాని, కుమార్తెతో కలిసి ఉంటున్నాడు. అతడి కూతురు నాలుగో తరగతి చదువుతోంది. ఈ నెల 20న బాలిక ఇంట్లో హోంవర్క్ చేసుకుంటుండగా పక్కన కుర్చీ వేసుకొని కూర్చొని.. ఆమెను కాలితో తన్నుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేశాడు. భార్య అడ్డుపడగా ఆమెతో గొడవకు దిగాడు.కూతురిని భర్త తన్నుతున్న దృశ్యాలను భార్య వీడియో తీసి.. దాన్ని అధికారులకు పంపుతానని అతడిని బెదిరించింది. అయితే.. ‘నువ్వేంటి అ?ధికారులకు పంపేది?’అంటూ రెచ్చిపోయిన అతడు.. సెల్‌ఫోన్‌ను లాక్కుని ఆ వీడియోను తీసుకుని వాట్సాప్ స్టేట్‌సగా పెట్టుకున్నాడు. ఆ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారగా.. కొందరు చైల్డ్ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. స్పందించిన ఆ అధికారులు ఐసీడీఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయి విచారణ జరిపి ఘటనపై రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమేశ్‌పై జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని ఎస్సై ప్రసాద్ తెలిపారు. కాగా, ఘటన అనంతరం రమేశ్ భార్య కూతురిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది.



# క్రీడావార్తలు



## జాతీయ క్రీడా పాలన బిల్లు.. క్రీడా రంగంలో మేలి మలుపు

న్యూఢిల్లీ: దేశ క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే దిశగా కీలక ముందడుగు పడింది. 'జాతీయ క్రీడా పాలన బిల్లు'ను కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ మేరకు దేశ క్రీడా రంగంలో మరింత జవాబుదారీతనం ఉండేలా నేషనల్ స్పోర్ట్స్ బోర్డు (ఎన్‌ఎస‌బీ) ఏర్పాటు కానుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు చట్టంగా మారాక..అన్ని జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్‌ఎసఎఫ)లు ఎన్‌ఎస్‌బీ నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుంది.నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ (ఎన్‌ఎసటీ) ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేశారు. ఈ ట్రైబ్యునల్‌కు సివిల్ కోర్టు అధికారాలుంటాయి. సమాఖ్యల ఎన్నికలు, అథ్లెట్ల ఎంపికల్లో వివాదాలను ఈ బోర్డు పరిష్కరిస్తుంది.



ట్రైబ్యునల్ నిర్ణయాలను సుప్రీంకోర్టులోనే సవాలు చేయాల్సి ఉంటుంది.క్రీడా సమాఖ్యల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వయస్సు పరిమితిలో సడలింపులకు కొత్త బిల్లు వీలు కల్పించింది. ఎన్నికల్లో పోటీ చేసే సమయానికి వయసు 70 దాటకూడదు. అయితే, ఆయా సమాఖ్యల అంతర్జాతీయ కమిటీల నిబంధనలు అనుమతిస్తే 70 నుంచి 75 సంవత్సరాలు కలిగిన వ్యక్తులు పదవిలో కొనసాగొచ్చు.

## సింధు ముందంజ



చాంగ్జౌ: భారత షట్లర్లు పీవీ సింధు, ఉన్నతి హుడా, డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి చైనా ఓపెన్‌లో శుభారంభం చేశారు. సింగిల్స్ మొదటి రౌండ్లో సింధు 21-15, 8-21, 21-17తో మియాజకి (జపాన్)పై, ఉన్నతి 21-11, 21-16తో గిల్మోర్ (స్కాట్లాండ్)పై గెలిచారు. రెండో రౌండ్లో సింధుతో ఉన్నతి అమీతుమీ తేల్చుకోనుంది. సాత్విక్/చిరాగ్ ద్వయం 21-13, 21-9తో జపాన్ జోడీ మిత్సుహషి/ఒకమురను అరగంటలోనే ఇంటిబాట పట్టించింది.

## భళా..దివ్య



బటూమి (జార్జియా): భారత చిచ్చర పిడుగు దివ్యా దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. మహిళల చెస్ వరల్డ్ కప్‌లో 19 ఏళ్ల దివ్య ఫైనల్లో అడుగుపెట్టింది. తద్వారా ఈ మెగా టోర్నమెంట్ టైటిల్ ఫైట్‌కు చేరిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. చైనా జీఎం, ప్రపంచ మాజీ చాంపియన్ టోన్ జోంగ్‌యితో బుధవారం జరిగిన సెమీఫైనల్ రెండో గేమ్‌లో తెల్లపావులతో ఆడిన దివ్య విజయం సాధించింది. దాంతో 1.5-0.5 పాయింట్ల తేడాతో ఆమె టైటిల్ ఫైట్‌లో ప్రవేశించింది. సెమీస్ తొలి గేమ్‌ను దివ్య డ్రా చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ కప్ ఫైనల్ ప్రవేశం దరిమిలా..2026లో జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి దివ్య క్వాలిఫై అయ్యింది.ప్రస్తుత ప్రపంచ చాంపియన్ ఝు జినెర్‌తో తలపడే చాలెంజర్‌ను క్యాండిడేట్స్ టోర్నమెంట్ ద్వారా నిర్ధారిస్తారు. అంతేకాదు..సెమీఫైనల్ గెలుపుతో దివ్య తొలి గ్రాండ్‌మాస్టర్ (జీఎం) నార్మ్‌నూ సొంతం చేసుకుంది. మరో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్ ఫలితం టైబ్రేకర్‌లో తేలనుంది. చైనా గ్రాండ్ మాస్టర్ లి టింగ్జీతో సెమీఫైనల్ రెండో గేమ్‌ను హంపి డ్రా చేసుకుంది. హంపి-టింగ్జీ మొదటి గేమ్‌లో కూడా ఫలితం తేలని విషయం తెలిసిందే. ఫలితంగా రెండు క్లాసికల్ గేమ్‌ల అనంతరం హంపి, టింగ్జీ చెరో పాయింట్‌తో సమంగా నిలిచారు. దాంతో గురువారం జరిగే టైబ్రేకర్‌లో హంపి-లి టింగ్జీ అమీతుమీ తేల్చుకోనున్నారు.

## వచ్చే ఒలింపిక్స్?లో ఈ క్రీడాకారులపై నిషేధం.. సంచలన నిర్ణయం..

వచ్చే సమ్మర్ ఒలింపిక్స్ ఈసారి అగ్రరాజ్యం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో 2028లో జరగనున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటకొత్త రూల్స్ ప్రకటించింది. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్ మహిళలు పాల్గొనడంపై ఆంక్షలు విధించింది. ఈ నిర్ణయం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అనుసరించి వచ్చింది. ఈ కొత్త విధానం గురించి సోమవారం వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. దీంతోపాటు జాతీయ క్రీడా సంఘాలకు కూడా




ఒక లేఖ ద్వారా తెలియజేశారు.ఫిబ్రవరిలో ట్రంప్ సంతకం చేసిన మహిళల క్రీడల్లో పురుషులను దూరంగా ఉంచడం అనే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్, ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లు మహిళల క్రీడల్లో పాల్గొనడానికి అనుమతించే సంస్థలకు నిధులను రద్దు చేస్తామని హెచ్చరిస్తుంది.

## రిషబ్ పంత్ గాయం పట్ల స్పందించిన సాయి సుదర్శన్..అభిమానుల ఆందోళన

ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగో టెస్ట్ తొలి రోజు ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ మ్యాచులో కలచివేస్తున్న విషయం ఏంటంటే రిషబ్ పంత్ గాయంపై వచ్చిన అప్‌డేట్. యువ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ దీనిపై కీలక వ్యాఖ్యలు చేయడంతో భారత అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆటలో పంత్ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గాయం కారణంగా అతడి లభ్యతపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ కంటే ప్రస్తుతం పంత్ ఆరోగ్యంపై చర్చ మొదలైంది.వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్, సాయి సుదర్శన్‌తో కలిసి దూకుడుగా ఆడుతూ 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. ఆ క్రమంలో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. అయితే, చివరి సెషన్‌లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడబోయి, బంతి అతని కుడి కాలి బూట్‌పై బలంగా తాకింది. ఇంగ్లాండ్ జట్టు %బాదీఔ% కోసం అప్పీల్ చేసినా, అంపైర్ తిరస్కరించాడు. బెన్ స్టోక్స్ %ణ=ా% తీసుకున్నాడు, కానీ పంత్ బ్యాట్‌కు బంతి తగిలినట్లు తేలడంతో అది విఫలమైంది.అయినప్పటికీ, 27 ఏళ్ల పంత్ తీవ్ర నొప్పితో బాధపడ్డాడు. మైదానంలో లింపింగ్ చేస్తూ, తన ప్యాడ్‌లను తీసేశాడు. భారత జట్టు ఫిజియో వెంటనే అతన్ని పరిశీలించగా, పరిస్థితి మెరుగుపడకపోవడంతో పంత్‌ను ఆసుపత్రికి తరలించారు. సాయి సుదర్శన్ మాట్లాడుతూ, పంత్ స్కాన్‌ల కోసం వెళ్లినట్లు, ఈరోజు రాత్రి ఫలితాలు తెలుస్తాయని చెప్పాడు. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నప్పటికీ, పంత్ ఆడకపోతే జట్టులోని ఇతర బ్యాట్స్‌మన్‌లు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపాడు.పంత్ చాలా నొప్పితో ఉన్నాడు. స్కాన్‌ల




కోసం వెళ్లారు. రేపటికి పూర్తి సమాచారం తెలుస్తుందన్నాడు. అతను బాగా ఆడుతున్నాడు కాబట్టి, అతను ఆడకపోతే జట్టుకు ఇది పెద్ద నష్టమన్నాడు. కానీ మిగిలిన బ్యాట్స్‌మన్‌లు, ఆల్‌రౌండర్లు ఈ లోటును భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తారని సుదర్శన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాడు.సాయి సుదర్శన్ 151 బంతుల్లో 61 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. ఏడు ఫోర్లతో ఇంగ్లాండ్ బౌలర్లను నిరాశపరిచాడు. తన ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ, ఒత్తిడిగా భావించలేదని, తన ఆటను ఆస్వాదించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పాడు. జట్టు కోసం ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే నా లక్ష్యం. గత మ్యాచ్ ఆడానా, ఎవరి స్థానంలో ఆడుతున్నానా అని ఆలోచించడం లేదన్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 264/4 స్కోరుతో ఉంది. రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ ఒక్కొక్కరూ 19 పరుగులతో క్రీజులో ఉన్నారు.

## తొలిరోజు మనదే



మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్ తొలిరోజును భారత్ మెరుగ్గా ముగించింది. బుధవారం మొదలైన ఈ మ్యాచ్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 264/4 స్కోరు చేసింది. జట్టులో తనకు తిరిగి లభించిన అవకాశాన్ని సాయి సుదర్శన్ (61) తొలి అర్ధ శతకంతో సద్వినియోగం చేసుకోగా.. యశస్వి జైస్వాల్ (58) రాణించాడు. జడేజా (19), శార్దూల్ ఠాకూర్ (19) క్రీజులో ఉన్నారు. రాహుల్ (46) శుభారంభాన్ని చేజార్చుకోగా.. రిషభ్ పంత్ (37 రిటైర్డ్ హర్ట్) గాయం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. స్టోక్స్ 2 వికెట్లు తీశాడు. టీమిండియా తరఫున పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయగా.. కరుణ్ నాయర్, నితీశ్ స్థానాల్లో సుదర్శన్, శార్దూల్ జట్టులోకొచ్చారు.జైస్వాల్, రాహుల్ ఓర్పుగా..: ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో టాస్ గెలిచి ప్రత్యర్థికి బ్యాటింగ్ అప్పగించిన జట్టు ఇంతవరకు మ్యాచ్ గెలిచింది లేదు. కానీ, ఆకాశం మేఘావృతమై ఉండడంతో.. ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకొన్నాడు. అయితే, ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ ఓర్పుగా ఆడుతూ.. భారత్‌కు చక్కని ఆరంభాన్ని అందించారు. ముఖ్యంగా జైస్వాల్ ఎంతో క్రమశిక్షణతో బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో మాత్రం రాహుల్ తనదైన శైలిలో ఆడుతూ స్కోరు బోర్డును నడిపించడంతో.. భారత్ 78/0తో లంచ్‌కు వెళ్లింది.దెబ్బకొట్టిన ఇంగ్లండ్: రెండో సెషన్‌లో భారత్ 71 రన్స్ చేసినా 3 కీలక వికెట్లు చేజార్చుకొంది. నిలకడగా ఆడుతున్న రాహుల్, జైస్వాల్‌తోపాటు గిల్‌ను అవుట్ చేసి ఇంగ్లండ్ పైచేయి సాధించింది. ఫిఫ్టీకి చేరువవుతున్న రాహుల్‌ను వోక్స్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. బౌండ్రీలతో వేగంగా ఆడే ప్రయత్నం చేస్తున్న జైస్వాల్.. సింగిల్‌తో ఫిఫ్టీ మార్క్‌ను అందుకొన్నాడు. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చిన స్పిన్నర్ డాసన్ బౌలింగ్‌లో డిఫెన్స్ ఆడే క్రమంలో ఫస్ట్ స్లిప్‌లో ఉన్న బ్రూక్‌కు జైస్వాల్ క్యాచిచ్చాడు. కెప్టెన్ గిల్ (12)ను స్టోక్స్ ఎల్బీ చేశాడు. కానీ, వన్‌డౌన్ బ్యాటర్ సుదర్శన్, పంత్ రక్షణాత్మకంగా ఆడడంతో భారత్ 149/3తో టీ బ్రేక్‌కు వెళ్లింది.ఆఖరి సెషన్‌లో 115/1: సుదర్శన్, పంత్ ఎదురుదాడితో.. మూడో సెషన్‌లో భారత్ 115 పరుగులు రాబట్టింది. క్రీజులో కుదురుకున్నాక సాయి సుదర్శన్ వీలుచిక్కినప్పుడల్లా బౌండ్రీలు బాదాడు.

## ఇంగ్లండ్‌పై వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్..ప్రముఖుల ప్రశంసలు..





ఇంగ్లండ్‌లోని దర్హామ్ రివర్‌సైడ్ గ్రౌండ్‌లో జరిగిన మూడో వన్డేలో భారత మహిళా క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఇంగ్లండ్‌పై 13 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో భారత్ సొంతం చేసుకుంది. 100 ఓవర్ల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో రెండు జట్లూ అద్భుత ప్రదర్శన కనబరిచాయి.ఇంగ్లండ్ బ్యాటర్లు నాట్ స్కివర్-బ్రంట్, ఎమ్మా లాంబ్, ఆలిస్ డేవిడ్‌సన్-రిచర్డ్స్ దూకుడుగా ఆడారు. భారత బౌలర్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో వారిని కట్టడి చేసినప్పటికీ, రన్ రేట్ నిరంతరం పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, భారత జట్టు చివరి వరకూ పట్టుదలతో పోరాడి, అద్భుతమైన వ్యూహంతో విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో పలువురు ప్రముఖులు భారత్ విజయం పట్ల అభినందనలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు.ఈ విజయంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కీలక పాత్ర పోషించింది. ఆమె తన ఏడో వన్డే సెంచరీని (102) పూర్తి చేసి వావ్ అనిపించింది. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు తొలి రెండు మ్యాచ్‌లలో కేవలం 24 పరుగులు మాత్రమే చేసిన హర్మన్‌ప్రీత్, ఈ నిర్ణయాత్మక మ్యాచ్‌లో తన నైపుణ్యాన్ని చాటుకుంది. ఆస్ట్రేలియా సిరీస్, వరల్డ్ కప్ సమీపిస్తున్న తరుణంలో ఈ సెంచరీ ఆమెకు, జట్టుకు ఎంతగానో సపోర్ట్ ఇచ్చిందని చెప్పవచ్చు.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు, ఫీల్డర్లు కూడా అద్భుతంగా రాణించారు. క్రాంతి గౌడ్ బౌలింగ్‌లో మాయాజాలం కనబరిచింది. ఇంగ్లండ్ బ్యాటర్లు దూకుడుగా ఆడినప్పటికీ, భారత జట్టు వ్యూహాత్మకంగా వారి ఆటను నియంత్రించి, రన్ రేట్‌ను అదుపులో ఉంచింది. చివరి ఓవర్లలో ఒత్తిడిని తట్టుకుని, జట్టు సమిష్టిగా కృషి చేసి విజయాన్ని సాధించింది. ఈ సిరీస్ విజయం భారత మహిళా క్రికెట్ జట్టు బలాన్ని, ఐక్యతను చాటిచెప్పింది.

# బిజినెస్



## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,410 కోట్లు



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ త్రైమాసికానికి హైదరాబాద్‌కు చెందిన ఔషధాల తయారీ సంస్థ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ రూ. 1,410 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదైన రూ. 1,392 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 1.4 శాతం వృద్ధిని కనబరిచింది. ఐరోపా, భారత మార్కెట్లలో మెరుగైన వ్యాపార వృద్ధి ఇందుకు దోహదపడింది. కాగా, ఈ క్యూ1లో కంపెనీ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 11.3 శాతం పెరిగి రూ. 8,545 కోట్లకు చేరింది. 2024-25లో ఇదే త్రైమాసికానికి ఆదాయం రూ. 7,673 కోట్లుగా నమోదైంది.

## ఈ రోజు ఉదయం బంగారం,ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..

బంగారం, వెండి ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా రెండో రోజు వీటి ధరలు పుంజుకున్నాయి. ఈ క్రమంలో జులై 24, 2025 ఉదయం 6:20 గంటల సమయానికి, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,040 పెరిగి రూ. 1,02,340కి చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 93,810 స్థాయికి చేరుకుంది. అదే సమయంలో, వెండి ధర కూడా కిలోకు రూ. 1,000 పెరిగి రూ. 1,19,100కి చేరుకుంది. ఈ ధరల పెరుగుదల ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఆందోళన కలిగిస్తోంది. అయితే పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశంగా మారింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,02,340గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 93,810గా నమోదైంది. వెండి ధర కిలోకు రూ. 1,19,100 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,02,490గా,




22 క్యారెట్ల బంగారం ధర రూ. 93,960గా ఉంది. ఢిల్లీలో వెండి ధర కిలోకు రూ. 1,19,100గా నమోదైంది.

## అనిల్ అంబానీకి చెందిన 50 కంపెనీలపై ఈడీ సోదాలు




ఇంటర్నెట్ డెస్క్: మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబైలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన 50 కంపెనీలపై ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సోదాలు జరుపుతోంది. వీటికి సంబంధించి 35 చోట్ల ఈ సోదాలు చేస్తున్నారు. 25 మందిని ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తాజాగా నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల తర్వాత ఈడీ దాడులు జరుగుతుండటం విశేషం. %జుణ% ప్రాథమిక దర్యాప్తులో 'బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనాన్ని స్వాహా చేయడానికి ప్రణాళికాబద్ధమైన కుట్ర చేసినట్టు తేలింది. అంతేకాదు, అన్ సెక్యూర్డ్ లోన్స్ ప్రక్రియను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లతో సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచాలిచ్చినట్టు కూడా ఆరోపణలున్నాయి. 2017 - 2019 మధ్య, యస్ బ్యాంక్, రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న కంపెనీలకు సుమారు రూ. 3,000 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. రుణాలు మంజూరు చేయడానికి ముందు, యస్ బ్యాంక్ ప్రమోటర్లు క్విడ్ ప్రోకో విధానంలో లబ్ధిపొందారని ఆరోపణలున్నాయి. కాగా, ఈడీ దర్యాప్తులో అనేక కీలక విషయాలు గుర్తించినట్టు తెలుస్తోంది. లోన్స్ డాక్యుమెంటేషన్ ప్రక్రియలో అనేక లోపాలు కనిపించినట్టు సమాచారం. ఈ లావాదేవీలకు సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి అనేక నియంత్రణ, ఇంకా ఆర్థిక సంస్థల నుంచి ఈడీ కావల్సిన సమాచారాన్ని సేకరించినట్టు తెలుస్తోంది. ఇందులో.. గ్రూప్ కంపెనీ అయిన రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (%=ఎఖీూ%)లో జరిగిన తీవ్రమైన అవకతవకలను ఎత్తిచూపి ఒక నివేదికను సమర్పించింది. నివేదిక ప్రకారం, సంస్థ యొక్క కార్పొరేట్ రుణ పోర్ట్‌ఫోలియో 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,742 కోట్ల నుండి 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ. 8,670 కోట్లకు దాదాపు రెట్టింపు అయింది. ఇక, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ాదీ×%) అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీ అయిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (%=జశీఎ%) ఇంకా, అంబానీ అకౌంట్లను చీటింగ్(మోసం) ఖాతాలుగా వర్గీకరించింది. బ్యాంక్.. ఈ ఖాతాను మోసపూరిత ఖాతాగా ముద్ర వేయడం ఇదే మొదటిసారి కాదు. %ాదీ×% గతంలో నవంబర్ 2020లో %=జశీఎ% ఇంకా, అంబానీ అకౌంట్లను మోసం ఖాతాలుగా ప్రకటించింది. అంతేకాదు, జనవరి 5, 2021న %జదీ×%కి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టు జనవరి 6న స్టేటస్ కో ఆర్డర్ జారీ చేయడంతో ఫిర్యాదు ఉపసంహరించుకుంది. ఈడీ సోదాల నేపథ్యంలో ఇవాళ స్టాక్ మార్కెట్లో రిలయెన్స్ పవర్ షేర్లు లోయర్ సర్క్యూట్ ను తాకాయి.

## ఫ్లాట్ కొనడమంటే అతిపెద్ద ఆర్థిక తప్పిదం.. ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ అధిపతి వార్నింగ్



ఇంటర్నెట్ డెస్క్: సొంత ఇల్లు అంటే అనేక మందికి ఓ విజయం, భవిష్యత్తుపై భరోసా.. జీవితానికి స్థిరత్వం. అందుకే ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని అనేక మంది తమ సొంతింటి కలను నిజం చేసుకుంటారు. అయితే, భారీ ఈఎమ్ఐలతో ఫ్లాట్ కొనడం అంటే జీవితంలో అతిపెద్ద తప్పు చేస్తున్నట్టేనని కంప్లీట్ సర్కిల్ క్యాపిటల్ సంస్థ ప్రెసిడెంట్ ఆదిత్య కొడవార్ భారీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. లింక్డ్ఇన్ వేదికగా ఆయన పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. %భారీ ఈఎమ్ఐలతో ఫ్లాట్ కొనడమంటే అతిపెద్ద వ్యక్తిగత ఆర్థిక తప్పిదమని ఆయన తేల్చి చెప్పారు. భారతీయులు అనేక మంది 8 నుంచి 9 శాతం వడ్డీతో రుణం తీసుకుని ఫ్లాట్ కొన్నాక దాన్ని 3 నుంచి 4 శాతం రాబడి వచ్చేలా అద్దెకు ఇస్తున్నారని చెప్పారు. ఇది పెద్ద తప్పిదమని స్పష్టం చేశారు. 'దీనికి ఫ్లాట్ నిర్వహణ ఖర్చులు, ఇతర చార్జీలను కలుపుకుంటే రాబడి 2 నుంచి 3 శాతానికే పరిమితమవుతుంది. ఇది అతిపెద్ద రియలెస్టేట్ ఉచ్చు. ఇందులో పడొద్దు. ఈ విషయం ఇప్పుడు అందరికీ తెలిసిపోయింది' అని రాసుకొచ్చారు. ఈ సూచనతో అనేక మంది నగర జీవులు ఏకీభవించారు. రియల్ ఎస్టేట్ ఆస్తులతో ఆశించిన ఆదాయం రాకపోగా వడ్డీల భారం పెరుగుతోందని అన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో అద్దెల ద్వారా రాబడి 2 నుంచి 3 శాతంగానే ఉంటోంది. ప్రస్తుతమున్న ఇంటి లోన్‌ల వడ్డీ రేట్ల కంటే ఇది చాలా తక్కువ. స్థిరాస్తులతో ఆర్థిక భరోసా కచ్చితమన్న భావన అన్ని సందర్భాల్లో నిజం కాదని కొందరు ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. మరింత రాబడులను ఇస్తూ, సులువుగా నగదుగా మార్చుకోగలిగే పెట్టుబడి సాధనాలు అనేకం అందుబాటులో ఉన్నాయని అంటున్నారు.

## సానుకూల సంకేతాలతో మార్కెట్ దూకుడు



ముంబై: అమెరికా, జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం వార్తలతో ఆసియా మార్కె ట్ల నుంచి అందిన సానుకూల సంకేతాల నడుమ బుధవారం మన ఈక్విటీ మార్కెట్ దూకుడు ప్రదర్శించింది. బ్యాంకింగ్, ఆయిల్ రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 539.83 పాయింట్లు లాభపడి 82,726.64 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సూచీ 599.62 పాయింట్ల లాభంతో 82,786.43ని తాకింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద క్లోజయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకినా చివరికి 1 శాతం లాభంతో ముగిశాయి. లక్ష్మీ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 29న ప్రారంభమై 31న ముగుస్తుంది. షేరు ధర శ్రేణిని రూ. 150-158గా కంపెనీ ప్రకటించింది. ముంబై: ఎస్‌బీఐ జారీ చేసిన క్యూఐపీ సూపర్ డూపర్ హిట్టయింది. ఇష్యూ ప్రారంభమైన తొలి రోజే నాలుగింతలకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఈ క్యూఐపీ ద్వారా రూ. 25,000 కోట్లు సమీకరించాలని ఎస్‌బీఐ భావించగా, ఇష్యూ ప్రారంభమైన కొద్ది సేపటికే రూ. 1.12 లక్షల కోట్లకు బిడ్స్ అందాయి. ఇందులో మూడింట రెండు వంతుల బిడ్స్ విదేశాల నుంచి వచ్చినట్టు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. ఎస్‌బీఐ ఆర్థిక పునాదులపై మదుపరులకు ఉన్న నమ్మకానికి ఈ క్యూఐపీ సబ్‌స్క్రిప్షన్ ఒక ఉదాహరణ అన్నారు.

## మింత్రాపై ఫెమా కేసు నమోదు చేసిన ఈడీ

న్యూఢిల్లీ: ఫ్లిప్‌కార్ట్ అనుబంధ సంస్థ మింత్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. ఈ సంస్థ విదేశీమారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనలకు విరుద్ధంగా విదేశాల నుంచి రూ. 1,654 కోట్లకు పైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సమీకరించిందని అభియోగం మోపింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా మింత్రాపై ఈ కేసు నమోదు చేసినట్టు ఈడీ తెలిపింది. హోల్‌సేల్ కాష్ అండ్ కారీ' ముసుగులో మింత్రా, దాని అనుబంధ సంస్థలు మల్టీ బ్రాండ్ రిటైల్ వ్యాపారం చేస్తున్నాయని ఆరోపించింది. ఇలా చేయడం ఎఫ్‌డీఐ నిబంధనలతో పాటు, ఫెమా నిబంధనలకూ వ్యతిరేకమని తెలిపింది. ఎఫ్‌డీఐ, ఫెమా నిబంధనలను తుంగలో తొక్కేందుకు మింత్రా తన వస్తువుల్లో ఎక్కువ భాగాన్ని, తనకే చెందిన విక్టర్ ఇ-కామర్స్ అనే కంపెనీకి విక్రయించి,

## ఇన్ఫీ భళా




బెంగళూరు: దేశంలో రెండో అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించా యి. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ. 6,921 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ. 6,368 కోట్ల లాభంతో పోలిస్తే 8.7 శాతం వృద్ధి కనబరిచింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.53శ్రీ పెరిగి రూ. 42,279 కోట్లుగా నమోదైంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సేవల్లో బలమైన పనితీరుతో పాటు కొత్త డీల్స్ ఇందుకు దోహదపడ్డాయని కంపెనీ పేర్కొంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006